విజ్ఞాన్స్ లారాకు అటానమస్ హోదా

విశాలాంధ్ర-గుంటూరు: విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదా కల్పిస్తున్నట్లు న్యూఢిల్లీలోని యూజీసీ(యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్) ఉపకార్యదర్శి గోపీచంద్ మేరుగు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా లభించడం వలన స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కోర్సులను, సొంత పాఠ్య ప్రణాళిక ఏర్పాటు చేసుకోవడంతో పాటు పరీక్షల నిర్వహణ, మూల్యాం కనం, డిగ్రీలను ప్రదానం చేయవచ్చన్నారు. ఈ అటానమస్ హోదా 2023- 24 అకడమిక్ విద్యా సంవత్సరం నుంచి 2032-33(10 సంవత్సరాల) పాటు లభించిందని పేర్కొన్నారు. ఇప్పటికే విజ్ఞాన్స్ లారా ఇంజినీరింగ్ కళా శాలకు నాక్ ఏ-అక్రిడిటేషన్‌తో పాటు ఐదు ఇంజినీరింగ్ ప్రోగ్రామ్స్‌కు ఎన్‌బీఏ అక్రిడిటేషన్ కూడా ఉన్నాయని తెలియజేశారు. అనంతరం విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అటానమస్ హోదా ధృవపత్రాన్ని లారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్, ఆయా విభాగాల అధిపతులు, అధ్యాపక సిబ్బందికి అందజేశారు.

నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం తాడేపల్లి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోగంటి వెంకటేశ్వరరావు, గొర్ల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 2000 మందికి అన్నదానం నిర్వహించారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. లడ్డు వేలం పాట, గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, కోగంటి ప్రసాద్, విజయ్, మండవ గోపాలరావు, యార్లగడ్డ ప్రసాద్, బుర్రముక్కు శ్రీనివాస్ రెడ్డి, అన్నెం కుసుమ, జగన్, సునీల్, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, శశి, శివరామకృష్ణయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తాడేపల్లిలోని సంక్షేమ భవన్ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడించి, ధర్నా చేపట్టారు. నినాదాలతో కార్యాలయంలోకి చొచ్చుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. పోలీసులు వారిని అడ్డుకుని ఈడ్చుకుంటూ వాహనాల్లోకి తోసుకుంటూ వెళ్లారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు, పోలీసులకు తీవ్ర తోపులాట, వాగ్వివాదం జరిగింది. ఇరవై మంది నాయకులను అరెస్టు చేసి మంగళగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.భూషణం, కె.భాస్కర్, పీడీఎస్‌యూ నాయకులు ఐ.రాజేష్, నాని, కె.అది, మహర్షి, మహేంద్ర బాబు, అఖండ, రాంబాబు, వినోద్, వీరేంద్ర, రమణ, అబి, రామకృష్ణ నాయుడు, పవన్, ప్రసాద్, శంకర్, నరసింహారెడ్డి, శివ పాల్గొన్నారు.

రిలే దీక్షలకు రైతు సంఘం సంఘీభావం

విశాలాంధ్ర- మంగళగిరి: మంగళగిరిలోని వైష్ణవి వైదేహి కళ్యాణ మండపం పక్కన 14వ రోజు టీడీపీ రిలే నిరహారదీక్షలు కొనసాగాయి. నియోజకవర్గ తెలుగు రైతు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ రిలే నిరహారదీక్షలకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(సీపీఐ) సంఘీభావం తెలియజేసింది. ఈ సందర్భంగా రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘం నియోజకవర్గ గౌరవాధ్యక్షులు గుంటక సాంబిరెడ్డి మాట్లాడుతూ ఏపీలో రానున్న ఎన్నికల్లో వైసీపీని తరిమికొట్టడం ఖాయమన్నారు.

ఘనంగా సురేష్ పుట్టినరోజు

విశాలాంధ్ర-తాడికొండ: గుంటూరులోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ పుట్టినరోజు ఘనంగా జరిగింది. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సురేష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మానం చేసి, భారీ కేక్ కట్ చేశారు. జడ్పీ చైర్మన్ కత్తెర హేన్నీ క్రిస్టినా పాల్గొన్నారు.

ఘనంగా మంగళాద్రి ఐటీఐ స్నాతకోత్సవం

విశాలాంధ్ర-మంగళగిరి: చిన్నకాకాని జంజనం మంగళాద్రి ఐటీఐ కాలేజ్‌లో 2వ స్నాత కోత్సవం జరిగింది. 2023 విద్య సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఐటీఐ చదువుకున్న విద్యార్థులు ఐటీఐకి సంబంధించిన అన్ని రంగాల్లో మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని కొనియాడారు. గుంటూరు జిల్లా ఐటీఐ కాలేజీల కన్వీనర్ వెంకటేశ్వర్లు, కాలేజీ కరస్పాండెంట్ కొల్లి పాపారావు, ప్రిన్సిపల్ గోలి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు కీలకం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర కీలకమైందని ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విలియం కారీ అన్నారు. స్థానిక అమరావతిరోడ్డులో ఉన్న ఫార్మసీ కళాశాలలో 'వరల్డ్ ఫార్మసిస్ట్ దినోత్సవం' వేడుకలు ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం డాక్టర్ విలియం కారీ మాట్లాడుతూ ఔషధ శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, త్రీడీ ప్రింటింగ్, ఫార్మకో విజిలెన్స్‌పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. కళాశాల ఫార్మసూటిక్స్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డాక్టర్ ఎ.సీతాదేవి వరల్డ్ ఫార్మసిస్ట్ డే ప్రత్యేకత గురించి..ఫార్మసిస్టుల విధులు, బాధ్యతల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు ప్రదానం చేశారు. కళాశాల నుంచి ఆలా హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవికుమార్, ఫార్మసీ ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్ హెచ్‌ఓడీ డాక్టర్ ఎన్.హేమకుమారి, డాక్టర్ బ్రహ్మ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీఎల్‌పటీను కలిసిన యూనియన్ నేతలు

విశాలాంధ్ర-గుంటూరు: గుంటూరు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి(డీఎల్‌ఏటీఓ)గా బాధ్యతలు తీసుకున్న లక్ష్మానాయక్‌ను ఏపీ స్టేట్ హెచ్‌ఐవీ ల్యాబ్ టెక్నీషియన్స్ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. యూనియన్ రాష్ట్ర నాయకులు ముస్తఫా, జిల్లా ప్రధాన కార్యదర్శి అహ్మద్ ఆలి, మేరీ కుమారి, నాగేశ్వరరావు ఉన్నారు.

విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే గత ప్రభుత్వ గతే

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: 2000లో విద్యుత్ ఉద్యమం వల్లనే రాష్ట్రంలో అప్పటి పాలక పార్టీ ఓడిపోయిందని, పెంచిన విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోకపోతే వైసీపీ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, సీపీఎం నగర కార్యదర్శులు కోట మాల్యాద్రి, కె.నళినీకాంత్ అధ్యక్షతన బుధవారం స్థానిక కలెక్టరేట్ వద్ద వామపక్ష పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, ఎమ్.సిపిఐ(యు) నాయకులు శ్రీధర్, సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు నరసింహారావు, సిపిఐ(ఎమ్.ఎల్) నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూఅప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు, ఇంధన సర్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచిందన్నారు. ఒక్కొక్క నెల ఒక్కో పేరుతో ప్రజలపై భారం మోపుతున్నారు. నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి, ప్రజలు ఇబ్బందులు పడుతుంటే విద్యుత్ ఛార్జీలు పెంచడమేమిటని ప్రశ్నించారు. 2014 నుండి 2019 వరకు నాటి తెలుగుదేశం ప్రభుత్వం కాలంలో విద్యుత్ కొనగోళ్ళు అమ్మకాలలో వచ్చిన 2900కోట్ల నష్టాన్ని సైతం ప్రస్తుతం విద్యుత్ వినియోగదారులపై మోపి భారాలు వేయడం తగదన్నారు. 2000 సంవత్సరం విద్యుత్ ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఉమ్మడి రాష్ట్రంలో దశల వారీగా ఆందోళన చేసి బషీర్‌బాగ్ కాల్పుల్లో ముగ్గురు మరణించారని ఆనాడు విద్యుత్ ఉద్యమం వల్లనే రాష్ట్రంలో పాలక పార్టీ ఓడిపోయిందని, మరలా వైసీపీ పభుత్వానికి అదే గతి పడుతుందన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు బిగించే ప్రతిపాదనను విరమించుకోవాలని, స్మార్ట్ మీటర్లు పెట్టే ఆలోచనను ఉపసంహరిం చుకోవాలని కోరారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే ఆందోళనను ఉధృతం చేయడంతో పాటు ప్రభుత్వం కూలిపోవటానికి బటన్ నొక్కేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వివిధ వామపక్షపార్టీల నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని, రాజ్యాంగం కల్పించిన నిరసన తెలిపే హక్కును పోరాడే హక్కును కాలరాస్తుందన్నారు. అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశావర్కర్స్, మున్సిపల్ వర్కర్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఉద్యమాలపై నిర్బంధం ప్రయోగిస్తుందని ఈవిధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. సీపీఐ నాయకులు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, కొల్లి రంగా రెడ్డి, పచ్చల శివాజీ, అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, జంగాల చైతన్య, చల్లా మరియదాసు, నూతలపాటి చిన్నా, వలి, పుప్పాల సత్యనారాయణ, సిపియం నాయకులు ఈమని అప్పారావు, యస్.చెంగయ్య, ఎమ్.రవి, బి.వెంకటేశ్వరరావు, ఎమ్.ఎ.ఛిష్టీ పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి బంగారు భవిత

విశాలాంధ్ర-గుంటూరు: వైసీపీ అరాచకాలను, దాష్టీకాలనూ అరికట్టి రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు అందించాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో అది ఒక్క పవన్ కళ్యాణ్‌కి మాత్రమే సాధ్యమవుతుందని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. అక్టోబర్ ఒకటి నుంచి వారాహి విజయయాత్ర నాలుగో విడత ప్రారంభం కానున్న నేపథ్యంలో విజయయాత్రకు సంబంధించిన పోస్టర్లను బుధవారం శ్రీనివాసరావు తోటలోని గాజు గ్లాస్ దిమ్మె వద్ద డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ షర్ఫుద్దీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల అనంతరం వైసీపీ కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమని, టీడీపీ, జనసేన కూటమికి విజయాన్ని అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బండారు రవీంద్ర, బుడంపాడు కోటి, రామిశెట్టి శ్రీను, షేక్ గౌస్, నండూరి స్వామి, వడ్డె సుబ్బారావు, రాంబాబు, బాలాజీ, రేవంత్, తాడికొండ శ్రీను, ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల లోపు నగరవనాలు పూర్తి

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి తాడేపల్లి రోడ్డు మార్గంలో ఎయిమ్స్ ఆసుపత్రికి సమీపంలో ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు 20 హెక్టార్ల విస్తీర్ణంలో అటవీ శాఖ నిర్మించిన నూతన ఎకో పార్క్‌ను బుధవారం రాష్ట్ర ఎనర్జి, ఎన్విరాన్మెంట్, ఫారెస్ట్, సైన్స్ అండ్ టెక్నాలజీ, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణా రెడ్డి, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతో కలసి ప్రారంభించారు. ఎకో పార్క్‌లో రూపొందించిన ఎంట్రన్స్ ఆర్చ్, పిల్లలు ఆడుకునే స్థలం, వాకింగ్ ట్రాక్, విశ్రాంతి గది, సిట్టింగ్ బెంచీలు, ఓపెన్ జిమ్, యోగా సెంటర్, పిల్లలకు అడ్వెంచర్ ప్లే జోన్, కొండపైకి నడిచి వెళ్ళేందుకు ఏర్పాటు చేసిన దారిని మంత్రి పరిశీలించి చాలా అందంగా రూపొందించారని సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ దళాల అధిపతి మధుసూధన్ రెడ్డి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వై.శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి మహబూబ్ భాష, ఎంటీఎంసీ కమిషనర్ శారదదేవి, అటవీ శాఖ ఉన్నతాధికారులు ఏకే నాయక్, ఆర్‌పీ ఖజూరీయ, ఏకే ఝా, శాంతి ప్రియా పాండే, రాహుల్ పాండే, గోపినాథ తదితరులు పాల్గొన్నారు.

కాట్రగడ్డ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ప్రముఖ యోగాచార్యులు, వితరణ శీలి, సంఘ సేవకులు కాట్రగడ్డ లక్ష్మీ నరసింహారావు అందించిన సేవలను గుంటూరు వాసులు ఎప్పటికీ మర్చిపోలేరని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. ఈ మేరకు కాట్రగడ్డకు అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. గుంటూరు నగరవాసులకు యోగా శిక్షణ, యోగ తరగతులు అంటే కాట్రగడ్డ నరసింహరావు ద్వారానే తెలిసిందన్నారు. కాట్రగడ్డ యోగా గురువుగానే కాకుండా యోగాపై అనేక పుస్తకాలు రూపొందించినట్లు చెప్పారు. గుంటూరులోని అనేక ధార్మిక, సామాజిక సేవా సంస్థలకు భూరి విరాళాలు ఇచ్చి వాటి అభివృద్ధికి కాట్రగడ్డ తోడ్పడ్డారని, అనేక మంది పేద విద్యార్థులకు సహాయ, సహకారాలు అందించారని కొనియాడారు. అవగాహన సంస్థ సభ్యులుగా కొనసాగుతూ సభ్యులందరితో సన్నిహితంగా మెలిగేవారని, వారు లేని లోటు తీర్చలేనిదన్నారు. వారి కుటుంబ సభ్యులకి అవగాహన సంస్థ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తుందన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్ గోడౌన్ల తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఈవీఎంలు, వీవీప్యాట్‌లు భద్రపరిచిన గౌడన్ల తనిఖీలలో భాగంగా బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా గుంటూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయం అవరణలోని ఈవీఎం గోడన్‌ను జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తీ చేకూరి, రాజకీయపార్టీల ప్రతినిధులతో కలసి తనిఖీ చేశారు. జిల్లాకు ఇటీవల నూతనంగా వచ్చిన ఈవీఎంల కోడ్ స్కానింగ్ చేస్తున్న విధానంను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పరిశీలించి, స్వయంగా ఒక ఈవీఎం కోడ్‌ను స్కానింగ్ చేసి వివరాలు పరిశీలించారు. ఈవీఎం గోడౌన్‌లో భద్రపరిచిన ఈవీఎం బాక్స్ లను, సీసీ కెమారాల పనితీరును, అగ్నినిరోధక పరికరాలను, పోలీస్ బందోబస్తు వివరాలను పరిశీలించారు. ఈవీఎంలకు త్వరలో నిర్వహించనున్న ఫస్ట్ లెవల్ చెకింగ్‌కు సంబంధించి రెవెన్యూ కళ్యాణ మండపం హాలును తనిఖీ చేశారు. ఈవీఎంలకు నిర్వహిస్తున్న ఫస్ట్ లెవల్ చెకింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ రామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

కాశయ్యకు టీడీపీ నేతల పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి: సీపీఐ నాయకులు కంచర్ల కాశయ్యను బుధవారం టీడీపీ మంగళగిరి నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఇబ్రహీం, మాజీ ఎంపీటీసీ సభ్యులు నూతక్కి ఏడుకొండలు, బీసీ సెల్ నాయకులు రేగళ్ల సురేష్, గండికోట నరసింహారావు, కంచర్ల శివ నాగేశ్వరరావు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

లైంగిక వేధింపులు అరికట్టేందుకు కృషి చేయాలి

విశాలాంధ్ర- నకరికల్లు: బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాహిం తెలిపారు. మండల పరిధిలోని చేజర్ల ఎస్‌వీఎస్‌ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలబాలికలకు, తల్లిదండ్రులకు లైంగిక వేధింపులపై అవగాహన, చైతన్య కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాహిం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఎవరైనా శరీర భాగాలను తాకిన, అసభ్యంగా ప్రవర్తించిన వద్దని పెద్దగా అరవాలని, అక్కడనుంచి వేగంగా పరిగెత్తాలని, విషయాన్ని తల్లిదండ్రులకు గాని, బంధువులకు గానీ, ఉపాధ్యాయులకు గాని, మహిళా పోలీస్‌కు గాని చెప్పాలని సూచించారు. ఫోక్సో యాక్ట్ గురించి వివరించారు. దిశ యాప్‌ను ప్రతిఒక్కరూ ఇన్‌స్టాల్ చేసుకోవాలని, లైంగిక వేధింపుల నుంచి రక్షణ పొందాలని సూచించారు. టీడీహెచ్-ఆర్‌జీఎంహెచ్‌ఎస్ వలంటీర్ ఉపాధ్యాయిని జి.భారతి, గణిత ఉపాధ్యాయులు గేరా మోహనరావు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెరుకూరి వెంకటేశ్వరరావు, బత్తుల సుందర్రావు, షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

రూ.62 వేలు పలికిన మత్యకారుల గణేష్ లడ్డు

విశాలాంధ్ర- విజయపురిసౌత్: స్థానిక డౌన్ మార్కెట్‌లోని మత్యకారుల యువసేన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు రూ.62 వేలు పలికింది. బుధవారం నిర్వహించిన వేలంపాటలో లడ్డూను భక్తుడు యజ్జల శ్రీను రూ.62 వేలకు దక్కించుకున్నారు. భక్తులు ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వేలంపాటలో గణేష్ లడ్డు యజ్జల శ్రీను రూ.62 వేలకు దక్కించుకోగా, కలశ చెంబును చెల్లూరి కాశిబాబు రూ.35,500లకు, వంద రూపాయల దండను ఓసిపల్లి రాజారావు రూ.32 వేలకు, యలక్కాయను సోరద రాజేష్ రూ.26,500లకు, పది రూపాయల దండను జి.కాశి బాబు రూ.20,500, ఇరవై రూపాయల దండను యజ్జల తాతారావు రూ.20 వేలకు దక్కించుకున్నారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని ఊరేగించారు. గణేష్ విగ్రహాన్ని సాగర్ నూతన వంతెన వద్ద నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సొరడా నాగేశ్వరరావు, మైలపల్లి మల్లికార్జున, కొర్లయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KARMURI SANKARA RAO** (Old Name), S/o. KARUMURI VENKATAPPAIAH, R/o. D.No.3-18-25, Near Abdul Kalam Shadikhana, Old Pattabhipuram, 3rd Lane, Guntur - 522006, Guntur District, Andhra Pradesh, have changed my name to **KARUMURI SIVA SANKARA RAO**. Hereafter my name is known as **KARUMURI SIVA SANKARA RAO.**

CHANGE OF NAME

I, **KARMURI RAGHAVENDRAKUMAR** (Old Name), S/o. KARUMURI SIVA SANKARA RAO, R/o. D.No.3-18-25, Near Abdul Kalam Shadikhana, Old Pattabhipuram, 3rd Lane, Guntur - 522006, Guntur District, Andhra Pradesh, have changed my name to **KARUMURI RAGHAVENDRA KUMAR**. Hereafter my name is known as **KARUMURI RAGHAVENDRA KUMAR.**

CHANGE OF NAME

I, **KOTTURI H V NARASIMHARAO** S/o. Kotturi Sesha Rao (Old Name), R/o. H.No.13-2-54, 1st Lane, Gunturi Vari Thota, Guntur - 522001, Andhra Pradesh, have changed my name to **KOTHURI HARI VENKATA NARASIMHA RAO** S/o. **Kothuri Sesha Rao**. Hereafter my name is known as **KOTHURI HARI VENKATA NARASIMHA RAO** S/o. **Kothuri Sesha Rao.**

CHANGE OF NAME

I, **CHENUMOLU SUDHA RANI** (Old Name), W/o. **CHANUMOLU MALLIKHARJUNA RAO**, R/o. D.No. 12-468/5/4/201, **Aishwarya Residency, Bypass Road, Tadepalli, Guntur District**- 522501, A.P. I have changed my name as **CHANUMOLU SUDHA RANI.** Here After my name is known as **CHANUMOLU SUDHA RANI.**

అన్యాయంగా కేసులు

విశాలాంధ్ర-తాడికొండ: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అన్యాయంగా కేసుల మీద కేసులు పెడుతున్నారని మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆరోపించారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబును విడుదల చేయాలని కోరుతూ స్థానిక అడ్డరోడ్డు సెంటర్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న నిరాహార దీక్ష బుధవారానికి 15వ రోజుకు చేరింది. ప్రభుత్వ తీరును శ్రావణ్ కుమార్ తప్పుపట్టారు. నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

GUNTUR ENGINEERING COLLEGE
NH-5, YANAMADALA, GUNTUR-522 019
Ph: 0863-2288887, Mobile: 9951713366, 9908978444
Website: www.gecg.in

POLYCET - 2023 SPOT ADMISSIONS

Spot admissions shall be conducted for Diploma courses for the vacancies in the branches mentioned below on 03/10/2023 at 10AM in college campus, as per the instructions of the Convenor, POLYCET-2023.

DIPLOMA – CSE & ECE

Sd/- PRINCIPAL

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-తెనాలి: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని జరుప తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పట్టణంలో ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్యక్షేమాలను తెలుసుకొని యాప్‌లో పొందుపరచాలని స్పెషల్ ఆఫీసర్ తలాటం మురళీకృష్ణ, సుబ్బరాయణం ఆరోగ్యసిబ్బందికి తెలియజేశారు. బిపి, షుగర్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తూ అక్టోబర్ 5వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన ప్రాంతాలలో ఆరోగ్య శిబిరానికి ప్రజలను తీసుకువచ్చి ఉచితంగా చికిత్స చేస్తారని చెప్పారు. సహాయ మలేరియా అధికారి చెరసాని ప్రభాకర్ రెడ్డి, శివగణేష్, శ్రీకంఠ, ఉమాకాంత్, యుయల్‌బి. ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, దాసరి విజయకుమార్, దీపాల శ్రీనివాసరావు, రాణి, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, ఆశ కార్యకర్త లీలావతి పాల్గొన్నారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-తెనాలి: తెనాలి, చెంచుపేటలోని ప్రజాసంఘాల కార్యాలయంలో గుర్రం జాషువా 128వ జయంతి ఘనంగా జరిగింది. కేవీపీఎస్ తెనాలి కమిటీ అధ్యక్షులు పి.జోనేష్ అధ్యక్షత వహించారు. సీపీఎం తెనాలి కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబూ ప్రసాద్ జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనసివాళులర్పించారు. న్యూటన్, శంకరరావు, శివసాంబిరెడ్డి, హుస్సేన్, రవికుమార్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పద్మావతి తదితరులు జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

చంద్రబాబు బయటకు రావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుంటూరు: టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విఘ్నాలన్ని తొలగి అక్రమ కేసు నుంచి త్వరగా బయటకు రావాలని ఆ పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవభారత్ నగర్, బొంగరాలాబీడు, నెహ్రూనగర్, పాతగుంటూరులలో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాలలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో ప్రభాకర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జగన్ రెడ్డి లాంటి సైకో పాలన నుంచి ఈ రాష్ట్ర ప్రజలను కాపాడాలని, ఆధారాలు లేని అక్రమ కేసులో అరెస్ట్ అయిన చంద్రబాబు త్వరగా విడుదల కావాలని కోరారు. చట్టాల మీద నమ్మకం ఉందని త్వరలోనే చంద్రబాబు విడుదలవుతారని, విఘ్నేశ్వరుని ఆశీస్సులు చంద్రబాబుకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమమంలో మాధవ్, శ్రీను, కొండెపు శేఖర్, తాడివాక సుబ్బారావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చినపాలెంలో భూముల రీ సర్వే పూర్తి

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండలంలోని చినపాలెం గ్రామానికి సంబంధించి వ్యవసాయ భూముల రీ సర్వే పూర్తయిందని తహశీల్దార్ కె.మల్లేశ్వరి అన్నారు. బుధవారం చినపాలెం గ్రామంలో రీ సర్వే పూర్తి అయిన సందర్భంగా భూ యజమానులు పాత పాస్ పుస్తకం జిరాక్స్(ఖాతా నెంబర్ కోసం), ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నెంబర్, చివరిగా కట్టిన తాసీలు కాగితం తీసుకువచ్చి మీ పాస్ పుస్తకం తీసుకువెళ్ళాలని సూచించారు. ఒక కుటుంబంలో ఇద్దరికీ వేరు వేరు పాస్ పుస్తకాలు ఉంటే ఇద్దరు వ్యక్తులు వారి వారి ఆధార్ కార్డులతో రావాలన్నారు. ఒక వ్యక్తికి ఒక పాస్ పుస్తకం మాత్రమే ఇవ్వగలమన్నారు. ఒకవేళ యజమాని అందుబాటులో లేకపోతే వారి కుటుంబ సభ్యులు కానీ వారి స్నేహితులు గాని వచ్చి వారి ఆధార్ కార్డుతో పుస్తకం తీసుకువెళ్ళవచ్చని చెప్పారు. ఈ విషయమై బుధవారం పెదపాలెంలో గ్రామసభ నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. రైతులందరూ వెంటనే క్రొత్త భూహక్కు పత్రాలు తీసుకొని వెళ్లవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి, జడ్పీటీసీ సభ్యులు మేకతోటి అరుణ, గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ సాయి కృష్ణ, తాహశీల్దార్ కె.మల్లేశ్వరి, దుగ్గిరాల పెదపాలెం సచివాలయ పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, గ్రామ వీఆర్వో శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్ సంధ్య పాల్గొన్నారు.

చంద్రబాబును విడుదలయ్యే వరకూ పోరు

విశాలాంధ్ర-తాడేపల్లి: సీఎం జగన్ కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు అన్నారు. బుధవారం సాయంత్రం ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరులో గ్రామ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పెద్దఎత్తున కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, ప్రాతూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం కుట్రలకు తిప్పికొట్టేందుకు ప్రజలు సిద్ధం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ముఖ్యమంత్రి జగన్ టీడీపీ అధినేత చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అక్రమ కేసుల్లో జైలుకు పంపించి వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలనే కుట్ర చేస్తున్నారని, జగన్ కుట్రలను తిప్పికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో బుధవారం అమరావతి రోడ్డు శ్రీరస్తు కన్వేషన్ వద్ద నియోజకవర్గ సుగాలీలు, రజక సోదరుల రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. టీడీపీ నాయకులు సింహాద్రి కనకాచారి, డేగల ప్రభాకర్, మద్దిరాల మ్యాని, పిల్లి మాణిక్యరావు, యర్రాకుల శ్రీను, దుడికి సాంబయ్య,కొమ్మినేని కోటేశ్వరావు, గంటా మౌలిక, ఈరేంటి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ఆపదలో ఉన్నోళ్లకు అప్పన్న హస్తం అందించే నేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని గుంటూరు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బుధవారం రెడ్ల బజార్ 3వ లైన్‌లో రూ.50లక్షలు వ్యయంతో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేశారు. 15వ డివిజన్ కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్, వైసీపీ సీనియర్ నాయకులు వాకా శ్రీనివాసరెడ్డి, వార్డు కన్వీనర్ హనుమాయమ్మ, ఈశ్వరమ్మ, అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యాంబడి రాంబాబు, షరీఫుద్దీన్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

కరెంట్ బిల్లుల పేరుతో దోపిడీ

విశాలాంధ్ర-నరసరావుపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దొడ్డిదారిన కరెంటు బిల్లుల పేరుతో రాష్ట్ర ప్రజలను దారిదోపిడి చేస్తున్నదని సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్‌లు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా కలెక్టరేట్ల వద్ద వామపక్షాల రాష్ట్రవ్యాప్త ధర్నా పిలుపుమేరకు బుధవారం నాడు పల్నాడు జిల్లా సీపీఐ, సీపీఎం వామపక్షాల ఆధ్వర్యంలో నరసరావుపేటలోని గాంధీ పార్కు వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆనాటికున్న కరెంటు బిల్లులను ఇంకా తగ్గిస్తానని కరెంటు చార్జీలు పెంచబోమని ప్రజలను నమ్మించి ఒక్కసారి అధికారం ఇవ్వండని అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలపై ఎడాపెడ సర్దుబాటు చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఫిక్స్‌డ్ చార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు ఈ విధంగా అనేక ఛార్జీల పేరుతో ప్రజలపై కరెంటు భారాలు విపరీతంగా మోపి ఎడాపెడా కరెంటు బిల్లుల పేరుతో ప్రజలను దారిదోపిడి చేసే విధంగా పీల్చి పిప్పి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాలలో పగలు కరెంటు ఉండదు రాత్రులందు నాలుగైదు గంటల తరబడి కరెంటు తీసివేస్తున్నారని, గ్రామీణ, పట్టణ ప్రజలు అల్లాడుతున్నారన్నారు. బాగా ఆదాయం ఉన్న విద్యుత్ రంగాన్ని కూడా కార్పొరేట్ కంపెనీలైన అంబానీ, ఆదానీల పరం చేసి వారి గుప్పెట్లో పెట్టాలని నరేంద్ర మోదీ చూస్తుంటే దానికి జీ హుజూర్ అంటూ మన జగన్ వంత పాడుతున్నారని విమర్శించారు. ట్రూ అప్ చార్జీలు సర్దుబాటు చార్జీల పేరుతో కస్టమర్ చార్జీల పేరుతో దుర్మార్గంగా వసూలు చేస్తున్న కరెంటు విధానాలపై స్మార్ట్ మీటర్ల విధానాలపై వైసీపీ ప్రజాప్రతినిధులను నిలదీయండి వీధివీధినా నిరసించండని వామపక్షాల నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందుగా పట్టణంలోని గాంధీ పార్క్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్దకు వెళ్లి ఇన్‌చార్జ్ డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు టి.ఆంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, రైతు సంఘం నాయకులు రాధాకృష్ణ, గోపాల్ రావు, సీపీఎం జిల్లా నాయకులు లక్ష్మీశ్వర రెడ్డి, ఆంజనేయ నాయక్, శివకుమారి, సిలార్, ఎంసీపీఐ నాయకులు రెడ్ భాష, సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవలపూడి రాము, నరసరావుపేట సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటీయూసీ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐవైఎఫ్ నాయకులు శ్రీహర్ష, ఏఐఎస్ఎఫ్ నాయకులు వాగ్య నాయక్, సీపీఐ చిలకలూరిపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కార్యదర్శి సుబ్బాయమ్మ, ఏఐటీయూసీ నాయకులు రామారావు, రైతు సంఘం నాయకులు బాబురావు, ఏఐటీయూసీ నాయకులు వందనం, సీపీఐ వెంకటేశ్వర్లు, పేరుపోగు మార్కు, షేక్ మస్తాన్, సాంబయ్య, ఫిరోజ్ తదితర నేతలు పాల్గొని ప్రసంగించారు.

స్ఫూర్తి ప్రదాత భగత్‌సింగ్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: యువతకు స్ఫూర్తి భగత్ సింగ్ అని సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామ సుబ్బాయమ్మ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాల యంలో బుధవారం భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్నాడు జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు పేలూరి రామా రావు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి బి.లలితకుమారి, నాయకులు బొంతా భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జాన్‌వెస్లీ, వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

అందరూ మరుగుదొడ్లు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-దుర్గి: ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకోవాలని రాజా నగర్ సర్పంచ్ కోమటి నాయక్ కోరారు. మండలంలోని నిదానంపాడులో బుధవారం స్వచ్ఛత హై సేవా, ప్రపంచ పర్యాటక దినోత్సవం నిర్వహించారు. అమ్మవారి దేవస్థానం వద్ద చెత్తచెదారం తొలగించి శుభ్రపర్చారు. అనంతరం స్వచ్ఛత హై సేవ ప్రతిజ్ఞ చేశారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ అమర్నాథ్, మండల కోఆర్డినేటర్ బెంజిమెన్, ఆలయ సిబ్బంది నవీన్, మాజీ సర్పంచ్ దంతాల అచ్చయ్య, చల్లంచర్ల కృష్ణ, శీనయ్య పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలోని ఉప్పలపాడులో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ సమన్వయకర్త కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిథిగా ఆయుష్ వైద్యాధికారి ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వచ్ఛత హై సేవ కార్యక్రమానికి సంబంధించిన స్లోగన్స్‌ను విద్యార్థులు చేత పలికించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌వీ రమణమ్మ, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరమ్మ, యోగా టీచర్ వెంకటాచారి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి

విశాలాంధ్ర-రొంపిచర్ల: గుర్తుతెలియని వాహనం ఢీకొని గేదె మృతి చెందిన ఘటన హైవే రోడ్డు పరిధిలో మండలంలో సంతగుడిపాడులో బుధవారం జరిగింది. మండలంలో సంతగుడిపాడు గ్రామానికి చెందిన మోదుగుల లక్ష్మీనారాయణకు చెందిన గేదె మేత కోసం హైవే రోడ్డు మీదుగా పొలానికి వెళుతుండగా, వెనుక నుంచి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో తీవ్ర గాయాలు పాలైయి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న గ్రామస్తులు అధిక సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అనంతరం విషయం తెలుసుకున్న పశు వైద్యాధికారులు ఘటనాస్థలానికి చేరుకుని మృతి చెందిన గేదెను పరిశీలించి ప్రభుత్వం తరపు నుంచి ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ.75 వేలకు పైగా ఉందని బాధితుడు లక్ష్మీనారాయణ తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

స్టోన్ కార్వింగ్ ఆర్ట్ శిల్పికి అవార్డు

విశాలాంధ్ర-దుర్గి: విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏటా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పర్యాటక రంగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చే వారికి ఇచ్చే పురస్కారాల్లో 'దుర్గి స్టోన్ కార్వింగ్‌కు ఆర్ట్, కల్చర్ ద్వారా టూరిజం అభివృద్ధి' విభాగంలో అవార్డును అందజేశారు. ఈ అవార్డును పర్యాటక శాఖ మంత్రి రోజా, ముఖ్య కార్యదర్శి రజత్ భార్గవ, పర్యాటక అభివృద్ధి సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ కన్నబాబు చేతుల మీదుగా దుర్గి శిల్పి శ్రీనివాసరావుకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ అవార్డును అందజేసినందుకు పర్యాటక శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో స్టోన్ కార్వింగ్ పరిశ్రమను మరింత అభివృద్ధి చేసి అనేక రకాల శిల్పాలను పర్యాటకులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

స్వచ్ఛ భారత్‌లో అందరూ భాగస్వాములవ్వాలి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: స్వచ్ఛభారత్‌లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకట లక్ష్మి పేర్కొన్నారు. బుధవారం ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో 'స్వచ్ఛ భారత్' అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జి డి.నాగ వెంకటలక్ష్మి, సత్తెనపల్లి ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కడియాల ప్రశాంతి, సత్తెనపల్లి 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి తౌషిద్ హుస్సేన్ పాల్గొన్నారు. కోర్టు పరిసర ప్రాంతాల్లో ఎక్కువగా వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు ఎక్కువగా వస్తున్నాయని న్యాయవాదులు జడ్జికి ఫిర్యాదు చేశారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి ఎం మణిబాబు, ప్రభుత్వ న్యాయవాది బాలి షేడ్, న్యాయవాద గుమస్తాల సంఘ అధ్యక్షులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటిన న్యాయమూర్తి

విశాలాంధ్ర-వినుకొండ: మూడు రోజులపాటు జరిగే స్వచ్ఛత హై సేవలో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి యు రామ్మోహన్ పర్యవేక్షణలో కోర్టు ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటడం, కోర్టు పరిసర ప్రాంతాల్ని శుభ్రం కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కోర్టు హాల్లో జరిగిన సమావేశంలో న్యాయమూర్తి ఎకో ఫ్రెండ్లీ, పరిసర ప్రాంతాలు పరిశుభ్రత గురించి, చెట్లు నాటడం, పెంపకం ప్రాముఖ్యతపై మాట్లాడారు. న్యాయవాదులు కూడా ఈ అంశాలపై ప్రసంగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి సెక్రటరీ హనుమంతరావు వైస్ ప్రెసిడెంట్ మారెళ్ళ సీతారామాంజనేయులు ఇంకా పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, ఎం ఎం ప్రసాదు గరికపాటి సురేష్, మీసాల శ్రీనివాసరావు, గంధం హరి ప్రసాద్, బ్రహ్మం, విజయ్, బెక్కంటి నాగరాజు, దూల నాగరాజు, వరగాని శివశంకర్, ముంద్రు చంద్రమోహన్, రామాంజనేయ రెడ్డి, మహిళా న్యాయవాదులు రెడ్డి నాగ పద్మ వగ్గిరాలు ఇంకా కోర్టు సిబ్బంది న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో టీడీపీ నాయకులు చేపట్టిన రిలే నిరహారదీక్షలు పద్నాలుగో రోజుకు చేరుకున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ తెలుగు రైతు విభాగం ఆధ్వర్యంలో బుధవారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య నల్ల కండువాలను కప్పి దీక్షలను ప్రారంభించారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీపీఐ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు గుంటక సాంబిరెడ్డిలు, జనసేన రాష్ట్ర నాయకులు బందారు హుస్సేన్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ సభ్యులు వింతా సంజీవ్ రెడ్డి, దీక్షా శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావం తెలియజేశారు. సాయంత్రం రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. రిలే నిరహారదీక్షలో కూర్చున్న వారిలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగురైతు ఉపాధ్యక్షులు వుయ్యూరు సాంబిరెడ్డి, నియోజకవర్గ తెలుగురైతు అధికార ప్రతినిధి అక్కినేని సుబ్రమణ్యం, మంగళగిరి తెలుగురైతు ప్రధాన కార్యదర్శి తోట సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని అలాగే ఏ ఇబ్బంది వచ్చినా తాను అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని నరసరావుపేట రోడ్లో గల కేజీఎల్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నియోజకవర్గ పరిధిలోని విలేకరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆర్ ప్రకాష్ రావు అధ్యక్షత వహించారు. సుమారు 110 మంది జర్నలిస్టులకు రూ. 5 వేలు నుంచి 7 వేల రూపాయలు సొంత నిధులను ఖర్చు చేసి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను జీవీ ఆంజనేయులు ఉచితంగా అందజేశారు. పదేళ్లు శాసనసభ్యులుగా పనిచేశానని అయితే ఐదేళ్లు అధికారం లేదని, మరో ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేకపోయినందుకు బాధపడుతున్నట్లు జీవీ చెప్పారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టులకు తప్పనిసరిగా ఇళ్ళ స్థలాలు ఇవ్వడంతో పాటు ప్రభుత్వం ద్వారా ఇళ్లను నిర్మించి జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేస్తానని చెప్పారు. శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండి ఎన్ఎస్ రావు మాట్లాడుతూ జర్నలిస్టులు రాజకీయాలకతీతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని రెండు లక్షల 50వేల మంది ఓటర్లకు జర్నలిస్టులు నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పరిస్థితులను వివరించాల్సిన సమయం ఆసన్నమైనట్లు చెప్పారు. పలువురు జర్నలిస్టులు మాట్లాడి అభిప్రాయాలను తెలియజేశారు. టీడీపీ నేతలు,ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష, స్వచ్ఛతా హి సేవ, మేరా మట్టి బి మేరా దేశ్ తదితర పథకాలపై జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులతో బుధవారం ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. పథకాల అమలు పై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. పథకాలు అమలు ఆయా శాఖల జిల్లా అధికారులు, మండలాధికారులకు వివరించి, సచివాలయాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఎక్కడ లోపం వచ్చినా సంబంధిత అధికారులు, ఆయా పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లేందుకు, గ్రామ సచివాలయా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల మండలాధికారులు పాల్గొన్నారు.

కన్న స్కూల్‌లో 'ఎల్లో డే'

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్థానిక ఆర్టీసీ కాలనీలోని కన్న హై స్కూల్ నందు 'ఎల్లో డే' వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత కన్న మాస్టారు మాట్లాడుతూ చిన్నారులకు రంగుల ప్రాధాన్యత తెలిపే క్రమంలో ఈ 'ఎల్లో డే' సంబరాలు నిర్వహించామన్నారు. చిన్నారులు, ఉపాధ్యాయ బృందం పసుపు రంగు దుస్తులు, పండ్లు, కూరగాయలు మొదలైన వాటితో అలరించారు.

కాంగ్రెస్‌ను గెలిపిస్తే వరికపూడి సెల నిర్మాణం

విశాలాంధ్ర-మాచర్ల: వరికపూడి సెల ప్రాజెక్టు నిర్మాణం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, తాము అధికారంలోకి వస్తే పల్నాటి వాసుల దశాబ్దాలనాటి కలను నెరవేర్చి తీరుతామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ వై రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరికపూడి ప్రాజెక్టు నిర్మాణంతో మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. నాగార్జునసాగర్ కు కూతవేటు దూరంలో ఉన్న వెల్దుర్తి మండలం అనాదిగా వెనుకబడి ఉందన్నారు. రానున్న ఎన్నికలలో తను ఎమ్మెల్యేగా గెలిపిస్తే వరికపూడిసెల సాకారం చేస్తానన్నారు. జీవీ సత్యనారాయణ, జీ పుల్లారెడ్డి, చిమటా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు అరికట్టేందుకు భద్రతా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలను నివారించడం కోసం భద్రత చర్యలను చేపట్టినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పొదిల ప్రసాద్ బ్లాక్‌లోని అండర్ గ్రౌండ్‌లో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు రూ.22 లక్షల వ్యయంతో జరుగుతున్న పనులకు పూజా కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ పొదిల ప్రసాద్ భవనంలో 2012లో రోగుల రక్షణ కోసం ప్రమాదలను నివారించడం కోసం భద్రత చర్యలు చేపట్టారని, అయితే వాటి పని తీరు గురించి పట్టించుకోలేకపోవడం వల్ల ఆ పరికరాలన్నీ తుప్పు పట్టి పోయాయని ఆయన అన్నారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, ఎలక్ట్రికల్ ఏఈ దస్తగిరి, అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి సత్కారం

విశాలాంధ్ర-శావల్యాపురం: గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకొన్న శావల్యాపురం జడ్పీ పాఠశాలకు చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు నిర్మలాకుమారిని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఎస్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని నిర్మలాకుమారిని దుశ్శాలువాలు, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉత్తమ బోధనను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంతో ఉపాధ్యాయులు పోషించే పాత్ర చాలా కీలకమైనదని, అంకితభావంతో పనిచేసే ప్రతి ఉద్యోగికి తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు. హెచ్ఎం విజయలక్ష్మి మాట్లాడుతూ నిర్మలాకుమారిని ఉత్తమ ఉపాధ్యాయులరాలిగా ఎంపిక చేయడం శుభపరిణామమని, ఆమె మరింత శ్రమించి రానున్న రోజులలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలన్నారు. ఎస్టీయూ మండలాధ్యక్షుడు రాజారమేష్, కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లానాయకులు సత్తార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మాచర్ల: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని విశ్వబ్రాహ్మణ సంఘస్తులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రామస్వామి కోరారు. మంగళవారం పాత మాచర్లలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన విశ్వబ్రాహ్మణ నాయకుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామస్వామి మాట్లాడుతూ ఈ పథకం సుమారు 21 రకాల చేతివృత్తిదారులకు చేయూత నిస్తుందన్నారు. ఎస్విజెపిపిఎస్ జాతీయ అధ్యక్షులు గురజాల అప్పారావు, బంగారు బాబు, సుతారం వాసు, భీమవరపు నీరజ, సంబోజు వేణు, పోకూరి కాశీపతి, తాళ్లూరి రవిబాబు, జిల్లేపల్లి కృష్ణ, ఆత్మకూరు నాసరయ్య, మహేశ్వరపు సిద్దయ్య, చెన్నూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సైన్ బోర్డ్స్ ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలోని విద్యా సంస్థలు, హాస్పిటల్స్ వద్ద సైన్ బోర్డ్స్ ఏర్పాటుకు ట్రాఫిక్, విద్యా శాఖ, జీఎంసి సంయుక్త చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో రోడ్ సేఫ్టీ కమిటి సమావేశం కమిషనర్ అధ్యక్షతన జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, హాస్పిటల్స్ వద్ద నో హారన్, నిదానంగా వెళ్ళండి అనే సైన్ బోర్డులు, అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రధాన జంక్షన్‌ల వద్ద ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ ను ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో జీఎంసి ఇంజినీరింగ్ విభాగం పర్యవేక్షణ చేయాలని, మరమత్తులు అవసరమైన వాటి వివరాలు ట్రాఫిక్ పోలీసులు ఇవ్వాలన్నారు. ప్రధాన రహదారుల వెంబడి వాహనదారులకు అసౌకర్యంగా ఉండే హోర్డింగ్స్ లను వెంటనే తొలగించాలన్నారు. ఫుట్ పాత్ లు, ప్రధాన జంక్షన్ ల వద్ద ట్రాఫిక్ కి అంతరాయం కల్గించే ఆక్రమణలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం తొలగిస్తుందని, ట్రాఫిక్ పోలీసులు కూడా ప్రణాళిక విభాగంకు సహకరించాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ భాను ప్రకాష్, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కరీం, డి.ఈ.ఓ. శైలజ, ఆర్అండ్‌బి డి.ఈ.ఈ. నాగిరెడ్డి, ట్రాఫిక్ సిఐ అక్కేశ్వరరావు, ఈ.ఈ.లు, ఎంఈఓలు పాల్గొన్నారు.

విడదల సాంబశివరావుకు జాషువా పురస్కారం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సాహిత్యం సమాజ హితం కోరాలి.. కళ... కళ కోసం కాదు.. ప్రజల కోసం మనగలగాలి. ఈ ప్రాథమిక అంశాలనే స్ఫూర్తిగా తీసుకొని గత కొన్ని దశాబ్దాలుగా చిలకలూరిపేట పట్టణానికి చెందిన ప్రముఖ కవి, నాటక రచయిత, రంగస్థల కళాకారులు విడదల సాంబశివరావు తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. వీరి ప్రతిభను గుర్తించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మంగళవారం సంయుక్తంగా నిర్వహించిన మహాకవి జాషువా 128వ జయంతి సందర్భంగా 'జాషువా సాహితీ పురస్కారం అందించారు. అవార్డును ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి రాజశేఖర్, రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు విజయ బాబు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో అందజేశారు. నిరంతరం రచనలు, నటనలతో నిత్య నూతనంగా కనిపించే విడదల సాంబశివరావుకు జాషువా పురస్కారం లభించటంపై పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని, ఇతర సాహితీ ప్రముఖులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

రాష్ట్రంలో అధ్వాన్న పాలన: కన్నా

విశాలాంధ్ర-వినుకొండ: రాష్ట్రంలో పాలన అధ్వాన్నంగా ఉందని టీడీపీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారానికి 14వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో వినుకొండ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో దీక్షలో పాల్గొన్నారు. శిబిరాన్ని సందర్శించిన కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందన్నారు. సీఎం జగన్ తన తండ్రి పాలనలో అవినీతికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చి, నేడు ప్రతిపక్షాలను కూడా జైలుకు పంపాలన్న దురుద్దేశంతో అక్రమ కేసులు బనాయిస్తూ చంద్రబాబును జైలుకు పంపడంతో పాటు టీడీపీ నేతలను కూడా జైలుకు పంపే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వినుకొండ నియోజకవర్గం పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు, రాష్ట్ర టీడీపీ బీసీ కమిటీ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, పార్టీ మండల అధ్యక్షుడు మాదినేని ఆంజనేయులు, సీనియర్ నాయకులు మక్కెన కొండలు, మద్దుకూరి రామబ్రహ్మం, ముత్తినేని ఏడుకొండలు, కర్నాటి వెంకట రెడ్డి, వీరగంధం సుబ్బారావు, వీరగంధం సుబ్బయ్య, చీరపురెడ్డి లింగరెడ్డి, కానాల వెంకటేశ్వర రెడ్డి, మాదల చిరంజీవి, చల్లా ప్రసాద్, వజ్రాల క్రిష్ణ రెడ్డి, అన్నెం వెంకటేశ్వర రెడ్డి, భూక్యా మంత్రు నాయక్, ఎం వెంకట్రావు, కామసాని పోలయ్య పాల్గొన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు కృష్ణవేణి విద్యార్థిని

విశాలాంధ్ర-వినుకొండ: ఇటీవల గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చేపట్టిన సెలెక్షన్స్‌లో కృష్ణవేణి జూనియర్ కాలేజీ విద్యార్థి పీ లక్ష్మీభవానీ రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఆమెను కాలేజీ మేనేజ్‌మెంట్ అభినందించింది. ఈనెల 30 నుంచి 2 వరకు మహానంది, నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ఈమె పాల్గొంటుంది. లక్ష్మీ భవానీని అభినం దించిన వారిలో కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ బి.లింగారావ్, బీ మల్లికార్జున రావు, కే సాయికుమార్, ప్రిన్సిపాల్ ఎంవీ ఆంజనేయులు, ఆర్. సీహెచ్ వెంకట్రావు, కళాశాల సిబ్బంది, బాల్ బ్యాట్మెంటన్ కోచ్ జోనా నాయక్ ఉన్నారు.

గుర్రం జాషువా విగ్రహ పరిసరాలు అపరిశుభ్రం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండకు ప్రపంచ స్థాయిలో ఒక గుర్తింపు తీసుకొచ్చిన వారిలో కీర్తిశేషులు, కవి కోకిల గుర్రం జాషువా ఒకరు. వారు పుట్టి పెరిగింది వినుకొండ మండలం చాట్రగడ్డపాడు. వినుకొండలోని జాషువా కళా ప్రాంగణానికి ఎదురుగా ఆయన విగ్రహం ఉంది. ఈ ప్రాంతమంతా పాత టైర్లు, మునిసిపాలిటీ చెత్తాచెదారాలతో అపరిశుభ్రంగా ఉంది. దీనిపై పలుమార్లు మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని, నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని ఎప్పుడూ శుభ్రం చేసిన పాపాన పోలేదని, జాషువా కళా ప్రాంగణం మెయిన్ గేటుకు తాళాలు వేసే పరిస్థితి కూడా లేదన్నారు. గత ప్రభుత్వంలో సీపీఐ పోరాట ఫలితంగా కళాప్రాంగణాన్ని సుందరంగా తయారు చేసిందని, సుమారు 10 ఏసీలు కూడా అమర్చారని వివరించారు. ఆ ఏసీలు ప్రస్తుతం మాయమయ్యాయన్నారు. ఇవి ఎక్కడున్నాయి, ఏమైనాయని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అధికారులేదన్నారు. లేని పక్షంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పోరాటు చేస్తామని హెచ్చరించారు. సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, ఉలవలపూడి రాము, రాయబారం వందనం, ఎస్. కె మస్తాన్, దార్ల సాంబయ్య, పేరు పోగు మార్కు, కొప్పరపు మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రాణాలైనా అర్పిస్తా దీక్ష విరమించేది లేదు

విశాలాంధ్ర-పెదకూరపాడు: వరప్రసాద్ ఆమరణ నిరాహార మూడవ రోజుకు చేరుకుంది. ప్రాణాలైనా అర్పిస్తా చంద్రబాబును విడుదల చేసే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తానని జీడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ అన్నారు. టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించడంతో వరప్రసాద్ చంద్రబాబుకు మద్దతుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. వరప్రసాద్ ఆమన నిరాహార దీక్షకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నల్లమేకల వెంకటేశ్వరరావు, ఇరుగులపాటి అబ్బయ్య, మన్యం నాగమల్లేశ్వరరావు, వెల్లలచెరువు సురేష్, మునుగోడు సొసైటీ మాజీ అధ్యక్షులు చిట్టిబాబు, వట్టిగొండ శివరామకృష్ణయ్య, బొంత హనుమంతరావు, నాదెండ్ల కల్పన, చుండు సామ్రాజ్యం, ఉపాధ్యాయులు వీరయ్య, నెట్టము వెంకటేశ్వరరావు, బొబ్బిలి సాంబశివరావు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న దీక్ష

విశాలాంధ్ర-అమరావతి: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ అమరావతి మండల కేంద్రంలో అమరావతి మండల టీడీపీ నాయకత్వాన జరుగుతున్న శిబిరంలో బుధవారం ధర్మారావుతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మల్లాది విష్ణు నాయకులు, షేక్ జానీ, వసంతరావు, లక్ష్మణ్, అల్లాబక్షు, రాంబాబు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు తదితరులతో పాటు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని ఈ రాష్ట్రానికి పట్టిన పీడ వదలాలంటే సైకో పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలతో హోరెత్తించారు.

పొన్నూరులో నకిలీ వ్యవసాయ ఉత్పత్తుల సీజ్

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం కట్టెంపూడి గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా సేంద్రియ వ్యవసాయం ఉత్పత్తు లను తయారు చేస్తున్న గోడౌన్‌పై బుధవారం జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పై రామచంద్రారెడ్డి, రమణ కుమార్ సిబ్బందితో కలిసి మెరుపు దాడి చేశారు. రూ1.3 కోట్ల నకిలీ వ్యవసాయ ఉత్పత్తులను గుర్తించి సీజ్ చేశారు. ఉత్పత్తిదారుడు రామారంజన్ బాబును అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

కల్తీ వస్తువులపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్: కల్తీ ఆహార పదార్థాలు మార్కెట్లో రాజ్యమేలుతున్నాయని, కల్తీ ఆహార పదార్థాలు తినడం వలన విద్యార్థులు అనారోగ్యం పాలై ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని సీసీఐ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రగతి సీబీఎస్ఈ స్కూల్‌లో జరిగిన కల్తీ ఆహార పదార్థాలపై అవ గాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసం గించారు. విద్యార్థులు ఎక్కువగా ఇష్టపడి తినే చికెన్ ఫ్రైడ్ రైస్, ఎగ్ ఫ్రైడ్ రైస్, నూడిల్స్, మంచూరియా వంటి పదార్థాలు తయారు చేసేటప్పుడు వినియోగించే టేస్టీ సాల్టు ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకర మైనదని, దానివలన నాడీ వ్యవస్థ దెబ్బతిని, క్యాన్సర్ వస్తుందని అన్నారు.

ఇంటి లింకు డాక్యుమెంట్లు పోయినవి

దుగ్గి సుశీల భర్త పెద్దకోటయ్య అను నేను గుంటూరు జిల్లా బెల్లంకొండ మండలం, బెల్లంకొండ గ్రామ నివాసినై యున్నాను. అయితే నేను హక్కుదారురాలునినై ఉన్న **డాక్యుమెంట్ నెంబర్ 4934/2022** గల ఇంటి లింకు డాక్యుమెంట్లు ఈ నెల 15న బైక్‌పై ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి తిరిగి వస్తుండగా కనిపించకుండా పోయినవి. ఎంత వెతికిననూ కనబడటం లేదు. నాకు సంబంధించిన డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల నెం. **6309063216** కు తెలియజేయగలరు.

ఉద్యమస్ఫూర్తి నింపిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

- గత కాలాన్ని గుర్తు చేసిన ఎర్రజెండాల రెపరెప
- ప్రత్యేక ఆకర్షణగా కూలిదండు మహాప్రదర్శన
- ఉద్యమస్ఫూర్తిని నింపిన ముఖ్యనేతల ప్రసంగాలు
- అలరించిన విప్లవ గీతాలు
- రుచికరమైన వంటకాలతో మైమరిపింపు

విశాలాంధ్ర-బాపట్ల: సాగుభూమి, సామాజిక న్యాయం,ఉపాధి సాధనే లక్ష్యంగా బాపట్లలో జరిగిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలు మూడు రోజులు పాటు పండుగలా జరిగాయి. 25 నుంచి 27 వరకు జరిగిన మహాసభల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. బాపట్ల పుర వీధులు ఎర్రజెండాలతో, తోరణాలతో,ఫ్లెక్సీలతో కనువిందు చేసి ఉత్సాహాన్ని నింపాయి. తొలిరోజు 25వ తేదీన సాయంత్రం 4 గంటల నుంచి జరిగిన కూలిదండు మహాప్రదర్శనలో వేలాది మంది కార్మికులు ఎర్రజెండాలను చేతపూని నినాదాలు చేసుకుంటూ బాపట్ల చీలురోడ్డు సెంటర్ నుంచి రైల్వేస్టేషన్ వద్ద ఉన్న సభాప్రాంగణం వరకు ప్రదర్శన చేశారు. సంఘ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మహాప్రదర్శనలో నినాదాలతో ఉత్తేజాన్ని నింపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ,బీకేఎంయూ జాతీయ ఉపాధ్యక్షులు రామమూర్తి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ సభకు హాజరైన అశేష జనాన్ని ఉద్దేశించి ఉత్తేజితమైన ప్రసంగాన్ని అందించారు. అనంతరం రెండు రోజులు పాటు అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో జరిగిన ప్రతినిధుల సభలో సంఘం ఆద్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు చేపట్టబోయే కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యచరణ వివరించారు. మృత వీరుల స్థూపం ఫోటో ఎగ్జిబిషన్ ప్రతినిధులను ఆకట్టుకున్నాయి. వచ్చిన ప్రతినిధులుకు ఆహ్వాన సంఘం ఆద్వర్యంలో రుచికరమైన వంటకాలను తయారు చేయించారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా జరిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలపై నాయకులు చెప్పిన విషయాలను ఆసక్తిగా ఆలకించారు. ఆఖరి రోజు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు జెల్ది భాగ్య శ్రీధర్, ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ, కోశాధికారి ముత్తిరెడ్డి శ్రీనివాసరావులు పర్యవేక్షణ చేశారు..

అర్హులందరికీ ఇంటి నివేశన స్థలాల మంజూరు

విశాలాంధ్ర-చీరాల: చీరాల మండలంలో అర్హులందరికీ ఇంటి నివేశన స్థల పట్టాలు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బుధవారం చీరాల ఎన్ఆర్పిఎం హైస్కూల్ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో చీరాల మండల స్థాయి జగనన్నకు చేబుదాం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరాల మండలంలో ఇంటి స్థలాల కోసం అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, చీరాల మండలంలో భూసేకరణ చేపట్టి ప్రజలకు త్వరలో ఇంటి పట్టాలు ఇస్తామన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని, జగనన్న చేబుదాం అర్జీలు పరిష్కరించడములో చీరాల మండలం ముందుదన్నారు. జగనన్నకు చెబుదాం అర్జీలు గడువులోగా పరిష్కరించదానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్వయం సహాయ సంఘాల మహిళాలకు పేటిఎం మిషన్లు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్,జాయింట్ కలెక్టర్ సి. హెచ్ శ్రీధర్,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, డిపిఓ రాంబాబు, డ్వామా పి.డి శంకర్ నాయక్, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్,వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్,పశు సంవర్ధకశాఖ జె.డి హనుమంతరావు, మత్స్య శాఖ జె.డి సురేష్,మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి,తహసీల్దార్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివార్ల శాంతి కళ్యాణం

విశాలాంధ్ర-పర్చూరు: మండలంలోని చెరుకూరులోని శ్రీత్రివిక్రమ స్వామివార్ల శాంతి కళ్యాణ మహోత్సవం బుధవారం పవిత్రోత్సవములలో భాగంగా అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణంను టీటీడీ ఋతువికులైనటువంటి భవన్నారాయణ, వారి శిష్యులు, ఆలయ అర్చక స్వాములు భాగస్వాములుగా ఉన్నారు. భక్తులు అధికంగా పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములను స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయినారు. స్వామివారి పవిత్ర స్వర్ణ కార్యక్రమాలు ముగిసాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి మల్లవరపు నాగయ్య తెలిపారు. భక్తులకు అసౌకర్యము కలుగకుండ ఏర్పాట్లును ఈఓ నాగయ్య పర్యవేక్షించారు.

బాబుపై అక్రమంగా కేసులు

విశాలాంధ్ర-చీరాల రూరల్: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్రానికి ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించటం, రిమాండ్ విధించటాన్ని నిరసిస్తూ చీరాల నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో 15వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి. టీడీపీ కార్యాలయంలో రిలే నిరాహార దీక్షలో చేనేత మహిళా కార్మికులు పాల్గొన్నారు.చేనేత రత్నాలతో నూలు వడికి నిరసన తెలిపారు. వీరికి తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో బుద్ధి దుర్గా మల్లేశ్వరి, పడవల లలిత, కూరపాటి సుజాత, దేవన విజయలక్ష్మి, బుర్రా కవిత, సిరిపురపు రాజమ్మ, కర్పూరపు సుబ్బలక్ష్మి, కొమ్మనబోయిన రజినీ, కడప లక్ష్మి, కుమారి, రమా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర-చీరాల రూరల్: డాక్టర్ ఎన్.టి.ఆర్ ఆహార విజ్ఞాన మరియు సాంకేతిక కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం మండలంలోని కావూరివారిపాలెంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ ఇంఛార్జి డాక్టర్ సి.హెచ్ వి.వి సత్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శిబిరం ముగిసే వరకు గ్రామ అభివృద్ధి దిశగా ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.వ్యవసాయ విస్తరణ ఉపాధ్యాయులు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ శిబిరంలో విద్యార్థులు నిర్వహించవలసిన బాధ్యతలను తెలిపారు.డాక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకై విద్యార్థులు తమవంతు కృషి చెయ్యాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు ఐ.వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి గ్రామాల అభివృద్ధే రేపటి దేశానికి పట్టుకొమ్మలు అన్నారు.చీరాల మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి మాట్లాడుతూ తమ మండలంలోని గ్రామంలో సేవా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ అధికారులు డాక్టర్.విమల బీరా, డాక్టర్.బ్లెస్సి సాగర్, వ్యాయమ అధ్యాపకులు ఫణీంద్ర కుమార్,సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-పిట్టలవానిపాలెం: గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్లు అరుణకుమారి, రాధ అన్నారు. బుధవారం మండలంలోని జీ.ఎన్ పాలెం పంచాయతీ పరిధిలోని దివాన్ తోట, పుచ్చకుర్తివారి పాలెం అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడారు. సంప్రదాయంగా తక్కువ ఖర్చులో లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పు ధాన్యాల్లో అధికంగా ప్రొటీన్లు ఉంటాయన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికారాన్ని గర్భిణులు, బాలింతలు, బాలికలు సక్రమంగా సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యముగా ఉండాలని చెప్పారు.గర్భవతులు క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. . ఈ కార్యక్రమంలో సర్పంచులు మాధవరావు, పార్వతీ, మండల వైసీపీ కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, వైసీపీ నాయకులు దేవేంద్ర రాజు, కోటేశ్వరరావు, అంగన్వాడి సిబ్బంది లక్ష్మి ప్రసన్న, అతహర్, పంచాయతీ కార్యదర్శులు సుధాకర, గోపి, సచివాలయ మహిళ కార్యదర్శులు శారద, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు మత్స్యసాగుబడి ఎంతో ఉపయోగకరం

విశాలాంధ్ర-నిజాంపట్నం: మత్స్యసాగుబడి కార్యక్రమం ఆక్వా రైతులకు ఎంతో ఉపయోగకరమని నిజాంపట్నం మత్స్యశాఖ ఎఫ్డీఓ పి.సాయి సందీప్ తెలిపారు.బుధవారం మండలంలోని అముదాలపల్లిలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్యసాగుబడి కార్యక్రమంలో భాగంగా ఫీడ్ మానేజిమెంట్ గురించి ఆక్వా రైతులకు అవగాహన కల్పించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎఫ్డీఓ పి.సాయి సందీప్ మాట్లాడుతూ మత్స్య సాగుబడి కార్యక్రమం ద్వారా మత్స్యశాఖ వారు రైతులకు కొత్త విధానాలను ప్రయోగాత్మకంగా అమలు చేసి చూపిం చడం వల్ల రైతులు ఈ కొత్త విధానాలను పాటించి తక్కువ సమయంలో ఎక్కువ దిగుబడి సాధించుటకు దోహద పడుతుంది అని చెప్పారు. ముఖ్యంగా అప్సడా చట్టం 2020 ద్వారా రైతులందరూ ఖచ్చితంగా లైసెన్సులు పొందాలని లేదంటే రూ.10 వేలు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. విఎఫ్ఏ శ్రీనివాసరావు మాట్లాడుతూ మామూలుగా రైతులు చెరువులో రొయ్యలకు రోజుకు మూడు లేదా నాలుగు సార్లు ఫీడ్ ఇస్తారని దీనికి బదులుగా రోజుకు ఆరు సార్లు ఫీడ్ ఇవ్వడం వల్ల రొయ్య మెటబాలిజం పెరిగి పోషకాలు బాగా అందుతాయని తద్వారా రొయ్యలు చాలా త్వరగా కౌంట్‌కి వస్తాయని తెలిపారు.

చంద్రబాబు అరెస్టు అక్రమం

విశాలాంధ్ర-వేమూరు: ప్రజల సంక్షేమం కోసం అభివృద్దే ధ్యేయంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేశారని అటువంటి మహానేతకు అవినీతి మరక అంటించేందుకు వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్ని అక్రమంగా అరెస్ట్ చేసిందని మాజీమంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్,నక్కా ఆనందబాబులు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం వేటపాలెం గ్రామంలో నిర్వహించారు.ఈ దీక్షకు మాజీమంత్రులు రాజేంద్రప్రసాద్, ఆనందబాబు,మాజీ ఎమ్మెల్సీ ఏ.ఎస్.రామకృష్ణ,,గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులు,విద్య,వైద్యం వంటి అన్ని రంగాలు పూర్తిగా దెబ్బతిన్నాయని విమర్శించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జగన్ ఈ రాష్ట్రంలో అక్రమంగా 43వేల కోట్లు దోచుకున్నాడన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మైనేని మురళీకృష్ణ,,కనగాల మధుసూధన్ ప్రసాద్,, శివారెడ్డి,, ఎల్లారెడ్డి,,వివిఎస్ కే ప్రసాదు,,దండే వెంకట సుబ్బారావు,,తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌ను విమర్శించే స్థాయి బీజేపీకి లేదు

విశాలాంధ్ర-బాపట్ల టౌన్: రాహుల్ గాంధీని విమర్శించే అంత స్థాయి మీకు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ తెలిపారు.ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ ఎంపీ అసద్దుదిన్ ఒవైసి రాహుల్ గాంధీని హైదరాబాద్ వచ్చి పోటీ చేయమనండం ఎంతో హాస్యాస్పదమన్నారు. బిజెపి పార్టీలాగా కులాలు వేరు చేసి మతాలు వేరు చేసి పరిపాలించే నాయకుడు కాదని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర ప్రారంభించి దేశం మొత్తం తిరిగి ప్రజాదారణ పొందిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు.రాజకీయ జ్ఞానం లేకుండా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని అసద్దుదిన్‌ని హెచ్చరించారు. బిజెపి పార్టీ ఎంపీ రమేష్ దన్వర్ బి,యస్ పి,పార్టీలో ఎంపీగా ఉంటున్న దానిష్ కన్వర్ అలీని తీవ్రవాది అంటూ సంభోధించి పార్లమెంట్లో కించపరిచి మాట్లాడటాన్ని తాము ఖండిస్తున్నామని తెలియజేశారు.ఎంపీ స్థాయిలోఉన్న అప్రజా ప్రతినిధిని ఉగ్రవాది అంటూ ఆయనను విమర్శించడం ఆ పార్లమెంట్ లో ఉన్న ప్రజల మనోభావాలను ఎంతో దెబ్బతీసిన వారు మీరవుతారని తక్షణమే మీరు బి.యస్.పి పార్టీ ఎంపీకి క్షమాపణ చెప్పాలని పఠాన్ రాజేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధోనేపూడి రవి, బక్కా రోశయ్య, నక్కల రాంబాబు,దండు రేణుక,తాజుద్దీన్, శీలం సాగర్,శంకర్ రెడ్డి తదితర మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ మీట్‌లో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : విద్యతో పాటు వ్యాయామం క్రీడలు విద్యార్థి జీవితంలో భాగం కావాలని ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్‌లో లిటిల్ ఏంజెల్స్ స్కూల్ 9వ తరగతి చదువుతున్న వై. సతీష్ గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ఆంధ్రప్రదేశ్ 36వ అంతర జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ 2023 పోటీలలో రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించిన వై. సతీష్‌ని ఎస్పీ జిందాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, పాఠశాల డైరెక్టర్ జి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టిసుబ్బయ్యపాలెంలో ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-వేటపాలెం: మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయితీ పొట్టి సుబ్బయ్యపాలెంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో 200 గృహాలకుపైగా బీపీ షుగర్ యూనియన్ హెచ్.బి పర్సంటేజీ వైద్య పరీక్షలను ఇంటింటికీ చేశారు.అవసరం అయిన వారికి వెంటనే మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పిలు సుగుణ కుమార్ దేవరపల్లి శిరోరాణి అనూష ఏ.ఎన్.ఎంలు నాగశాంతి ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

చీరాల ఇంజనీరింగ్ కాలేజిలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-బాపట్ల టౌన్ : నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా చీరాల ఇంజనీరింగ్ కాలేజిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని బిజెపి జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు బి.క్రిష్ణ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా అధ్యక్షులు నాశన మణికుమార్,జనరల్ సెక్రెటరీ మురళి నాగేంద్ర వర్మ,మండల అధ్యక్షులు మనోహర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంకయ్య కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బీసీ కుల జనగణన నిర్ణయం దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-చీరాల: వందేళ్ల తరువాత కుల జనగణన చేయడానికి అసెంబ్లీలో ఆమోదం చేయడం ముఖ్యమంత్రి తీసుకున్న చారిత్రక నిర్ణయం వలనే సాధ్యమవు తున్నది దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు.బీసీల కుల గణన చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు దేవంగా కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర హర్షం వ్యక్తం చేశారు.ఆయన మాట్లాడుతూ కుల జనగణన జరిగితే వెనకబడిన తరగతులగా ఉన్న సామాజిక వర్గాలకు రాజకీయ,ఆర్థిక,సామాజిక, ఉద్యోగ,విద్యా ఫలాలు పొందడానికి దోహదం చేస్తుందన్నారు.సిఎం జగనన్న బిసి పక్షపాతి కనుకనే చట్టసభల్లో బిసి రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి నాడు పార్లమెంటుకి పంపినా నేడు బిసి కుల జనగణన కోసం అసెంబ్లీలో ఆమోదం తెలిపారని అందుకు జగనన్నకు బిసిల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.బీసీల పట్ల చారిత్రక నిర్ణయం తీసుకున్నా జగనన్నకు బిసిలందరు రుణపడివుంటామని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర తెలిపారు.

అసెంబ్లీ సీట్ల విషయం అధిష్టానం నిర్ణయిస్తుంది

విశాలాంధ్ర-చీరాల: టీడీపీ జనసేన పొత్తులలో భాగంగా నియోజకవర్గలలో జనసేన అసెంబ్లీ సీట్ల కేటాయింపు పార్టీ అధినాయకుడు నిర్ణయిస్తారని దీనిపై ఎవరు అపోహ పడాల్సిన అవసరం లేదని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ అన్నారు. బుధవారం చీరాల రోటరీ క్లబ్లో జనసేన ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలు పెరిగిపోయాయని,ఏమి లేకపోయినా చీరాలలో రోజు జనసేన నాయకులపై పోలీసుల వేధింపులు పెరిగిపోయాయన్నారు. రాబోయే ఎన్నికలలో చీరాలలో టీడీపీతో కలసి జనసేన పనిచేస్తుందని,అసెంబ్లీ సీటు ఎవరికి ఇచ్చిన ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా కలసి పనిచేస్తా మన్నారు. అనుమకొండ కిషోర్ మాట్లాడుతూ నేటినుంచి టీడీపీ చేసే ప్రతి కార్యక్రమంలో జనసేన కలసి పనిచేస్తుందన్నారు. శ్రీను, రాజా పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్‌లు వృత్తి నైపుణ్య కేంద్రాలుగా మారాలి

విశాలాంధ్ర-చీరాల: నిత్యం వెలుగుతున్న కొవ్వొత్తి మాత్రమే ఇతరులకు వెలుగులు పంచుతుందని, ఉపాధ్యాయులు కూడా ఉత్తమంగా ఎదగాలంటే నిరంతరం వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని పర్చూరు డివిజనల్ ఉప విద్యా శాఖాధికారి ఆర్.శ్రీనివాసరావు అన్నారు. వేటపాలెం మండలం కొత్తపేట ఉన్నత పాఠశాలలో సైన్స్ సబ్జెక్టు కాంప్లెక్స్‌ని డిప్యూటీఈవో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పర్చూరు డివిజనల్ ఉప విద్యా శాఖాధికారి ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు సందేహాలను ఇతరుల ద్వారా నివృత్తి చేసుకోవాలని దీనికి పాఠశాల సముదాయాలు ఎంతో దోహదపడతాయన్నారు. పాఠశాల నిర్వహణలో ఎదురయ్యే విద్యా,విషయక, ఇతర సమస్యలకు పరిష్కార వేదికగా స్కూల్ కాంప్లెక్స్‌లు ఉండాలని ఉపాధ్యాయులు వారి బోధనా అనుభవాలు, వినూత్న బోధన పద్ధతులను పరస్పరం పంచుకునే వేదికగా ఉండాలని కోరారు. కాంప్లెక్స్ అధ్యక్షుడు గుమ్మా శ్రీనివాసరావు,కార్యదర్శి కె.నాగేంద్రరావు,రిసోర్స్ పర్సన్ పవని భానుచంద్రమూర్తి సీఆర్పీ బత్తుల సుజాత తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారంతో తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-బల్లికురవ: గర్భిణి స్త్రీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవటంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారని గ్రామ సర్పంచి మేడ జయలక్ష్మి అన్నారు. సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకపు పోషకఆహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం వైదన గ్రామంలో బిసి అంగన్వాడి కార్యాలయంలో జరిగిన గర్భిణీ స్త్రీలు,బాలింతల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తృణ ధాన్యాల ద్వారా అత్యధికంగా పోషక విలువలు సమకూరుతాయని,అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు సూచించిన విధంగా పోషకాహారం తీసుకోవడంలో చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ నాయకుడు మేడ శివ దుర్గ పలువురు చిన్నారులకు ఉచితంగా పలకలు పుస్తకాలు పంపిణీ చేశారు. అంగన్వాడి సిడిపిఓ సుధా, సూపర్వైజర్ సలోమి, ఎంపీటీసీ నక్క పార్వతి, గాలం అంజయ్య, రాంబాబు, పావులూరి సుబ్బారావు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

విశాలాంధ్ర-చీరాల రూరల్: చీరాల నియోజకవర్గంలో నూతనంగా ఎంపిక కాబడిన ఐదుగురికి అంగన్వాడీ ఆయా పోస్టు నియామక పత్రాలను స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి,చీరాల నియోజకవర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్,ఆర్డీఓ సరోజిని చేతులమీదుగా అందించారు.ఈ సందర్భంగా కరణం మాట్లాడుతూ బాధ్యతగా విధులను నిర్వర్తించి జీవితంలో ఎదగాలని, ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కావూరి రమణా రెడ్డి,ఆసాది అంకాల రెడ్డి,గవిని నాగరాజు, మస్తాన్, అనిల్, సువార్త, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డివైడర్లతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-చీరాల: పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తొలగించేందుకు ఏర్పాటు చేసిన డివైడర్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు.బుధవారం చీరాల మసీద్ సెంటర్‌లో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో డివైడర్లు తొలగించాలని నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిలాని మాట్లాడుతూ చీరాల పట్టణంలోని మసీద్ సెంటర్, గడియారం స్తంభం సెంటర్, ముక్కోణం పార్క్ సెంటర్ ఇతర ప్రాంతాల్లో డివైడర్ల పేరుతో రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలతో వాహనదారులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఇరుకు రోడ్లు దీనికి తోడు సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేయడంతో రోజుకో ప్రమాదం జరుగుతుందని సంబంధిత అధికారులు స్పందించి ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్, ఖాదర్,ఇబ్రహీం,నజీర్, నాయుడు మోషే,భాష అబ్దుల్, రఘు తదితరులు పాల్గొన్నారు.